# బలగం TV BALAGAM

నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం 25 డిసెంబర్ 2024 | www.balagamtv.com | పేజీలు 4




## ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 19న తొలి మ్యాచ్.. మార్చి 9న ఫైనల్
- ఫిబ్రవరి 23న భారత్-పాక్ మ్యాచ్

వివరాలు 2వ పేజీలో

# తెలంగాణ ఉద్యమ చరిత్ర పుస్తకంగా రావాలి




- సీఎం రేవంత్‌రెడ్డి
- కొంపల్లి యాదవ రెడ్డి రచించిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' ఆంగ్ల సంపుటి ఆవిష్కరణ సభ

**బలగం టీవి, హైదరాబాద్**

ముల్కీ, నాన్ ముల్కీ విభేదాలు నుంచి తొలి తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, మలి ఉద్యమంలో తెర వెనుక నుంచి కృషి చేసిన వారి గురించిన విశేషాలతో తెలంగాణ ఉద్యమ చరిత్రను పుస్తక రూపంలో తీసుకురావాలని కోరుతున్నట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ రేవంత్ రెడ్డి తెలిపారు. యాదవ రెడ్డి అట్టి రచన చేస్తే భావి తరాలు చరిత్ర తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో యాదవరెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడంలో జైపాల్ రెడతో పాటు యాదవ రెడ్డి ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రధాన వేదికపై ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడారిటీ నిర్వహణలో ఆ సంస్థ అధ్యక్షులు కొంపల్లి యాదవ రెడ్డి రచించిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' ఆంగ్ల సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా సీఎం పాల్గొన్న సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు.

రెండు వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని.. దీనిపై మాట్లాడటానికి ఎవరికీ దైర్యం లేదని అన్నారు. మోడీ అధికారంలోకి

మిగితా 2వ పేజీలో

# వ్యవసాయ భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి



- ఎండిపోయిన లేదా పాడుబడిన వ్యవసాయ భూములపై ఏర్పాటు
- 0.5 మెగావాట్ల నుండి రెండు మెగావాట్ల వరకు అనుమతి
- విద్యుత్‌ను ప్రభుత్వమే కొంటుంది
- రైతులకు అదనపు ఆదాయాన్ని సమకూర్చే ప్రయత్నం చేస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**బలగం టీవి, హైదరాబాద్**

రాష్ట్రంలో ప్రధానమంత్రి కుసుమ్ కాంపోనెంట్- ఏ పథకం ద్వారా రైతుల పొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఆదేశాలు జారీ చేసినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పిఎం కుసుమ్) కార్యక్రమం ద్వారా రైతుల పొలాల్లో సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేసి వారికి అదనపు ఆదాయ మార్గాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద 0.5 మెగావాట్ల నుండి రెండు మెగావాట్ల వరకు సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఎండిపోయిన లేదా పాడుబడిన వ్యవసాయ భూములపై ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ విధంగా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తిని చేయడంతో పాటు రైతులకు అదనపు ఆదాయాన్ని సమకూర్చే ప్రయత్నం చేస్తున్నామని డిప్యూటీ సిఎం వివరించారు. రైతులు తమ భూమిని సోలార్ విద్యుత్ ప్లాంట్ అభివృద్ధి కోసం డెవలపర్లకు లీజుకు ఇచ్చుకోవచ్చునని, అయితే ఈ సందర్భంలో భూమి యజమానికి డెవలపర్లకు మధ్య డిస్కమ్‌ల ద్వారా ఒప్పంద మేరకు లీజు మొత్తం అందించబడుతుందని తెలిపారు. రైతులు, రైతు బృందాలు, సహకార సంఘాలు, పంచాయతీలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్లు (ఎఫ్‌పిఒ), వాటర్ యూజర్ అసోసియేషన్లు (డబ్ల్యుయుఏ) సైతం ఈ పథకం కింద దరఖాస్తు చేయవచ్చునని తెలిపారు. ఈ పథకం కోసం దరఖాస్తులు టిజిఆర్ఈడిసిఓ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని, లిస్టులో పేర్కొన్న సమీప సబ్ స్టేషన్‌ను ఎంపిక చేసుకుని అక్కడ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. డిస్కం ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్తును రూ.3.13 కిలో వాట్ గంట (కెడబ్లుహెచ్) ధర వద్ద 25 సంవత్సరాల పాటు కొనుగోలు చేస్తుందని తెలిపారు.



## అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది

- సీఎం రేవంత్ రెడ్డి



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు నేటికీ ప్రపంచంలో మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమని, ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తుందన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవ వంటి గొప్ప లక్షణాలను అలవర్చుకోవాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శమని అన్నారు. ఏసు ప్రభువు బోధనలను అనుసరించి అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. క్రైస్తవ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

- ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినప్పటికీ 20 లక్షల ఇళ్లు నిర్మిస్తాం
- 33 జిల్లాలకు ప్రాజెక్ట్ డైరెక్టర్ల నియామకం
- యాప్ ద్వారా 32 లక్షల దరఖాస్తులు పరిశీలన
- ఫిర్యాదుల కోసం త్వరలో టోల్ ఫ్రీ నెంబర్, వెబ్‌సైట్
- గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

వచ్చే కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వే పూర్తయినట్లు తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. హిమాయత్‌నగర్‌లోని హౌజింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించేందుకు రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి ప్రాజెక్ట్ డైరెక్టర్లను నియమించినట్లు మంత్రి తెలిపారు. ఏటా నాలుగున్నర లక్షల చొప్పున వచ్చే నాలుగేళ్లలో కనీసం 20 లక్షల ఇళ్లు నిర్మించనున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. 32 లక్షల దరఖాస్తుల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని.. తొలి విడతలో దివ్యాంగులు, వితంతువులకు అవకాశం ఇస్తామన్నారు. ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై మంత్రి సచివాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని.. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డులతో సంబంధం లేకుండా సొంతంగా స్థలం ఉంటే ప్రాధాన్యం ఇస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదని అన్నారు. ఎలాంటి ప్రలోభాలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఉండొద్దని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఒక వెబ్ సైట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాగా.. ఇందిరమ్మ కమిటీలు అర్హులను ఎంపిక చేస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్, వెబ్‌సైట్ ను సంప్రదించాలన్నారు.

80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్న మంత్రి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని, అయినప్పటికీ తాము నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లను నిర్మించి తీరుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామన్నారు. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95 శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అన్నారు. త్వరలో విధివిధానాలు ప్రకటిస్తామన్నారు.

మొదటి విడతలో వికలాంగులు, వితంతువులకు అవకాశం ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిబంధనల మేరకు కొంత మందిని తిరస్కరించినా రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి ఇండ్లు ఇస్తామన్నారు. కేంద్రం విధించే నిబంధనలను ఆమోదిస్తూ కేంద్ర నిధులనూ తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంలో తాము ఎటువంటి బేషజాలకు పోయేదిలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థతి బాగులేకున్నా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో తగ్గేదేలేదని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికిగానూ ప్రత్యేక విధివిధానాలను ప్రకటిస్తామన్నారు. వారంరోజుల్లో ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రత్యేక వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నెంబర్లు ఇస్తామని చెప్పారు.

రాష్ట్రంలోని ఏ మారుమూల తండా, లేదా గ్రామం నుంచైనా ఫిర్యాదు చేస్తే తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే గ్రామాల వారీగా రెవెన్యూ అధికారుల నియామకానికి నిర్ణయించారని చెప్పారు. త్వరలో 1200 మంది సర్వేయర్లను నియమిస్తామని వివరించారు. రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా సొంత స్థలం ఉన్న వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. గ్రామాల వారీగా ఇందిరమ్మ కమిటీల్లో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇండ్లను కూడా నిర్మిస్తామన్నారు. హైదరాబాద్ నలువైపులా వందేసి ఎకరాలను సమీకరించి హౌసింగ్ బోర్డు నిర్మాణ సారథ్యంలో ఇండ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి బుద్ధ ప్రకాష్, ఎండీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి క్రీస్తు ఆదర్శం : కేసీఆర్



- మాజీ సీఎం కేసీఆర్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాపులను సైతం క్షమించిన క్రీస్తు మానవాళికి ఆదర్శం అని ఆయన పేర్కొన్నారు. విద్వేషాన్ని వీడి వివేకంతో జీవించాలనేదే క్రీస్తు బోధనా సారాంశం అని చెప్పారు. విశ్వశాంతిని కాంక్షించే పరోపకారులకు యేసు బోధనలు అనుసరణీయం అని పేర్కొన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ మైనార్టీలకు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తు చేశారు. సర్వమత సమానత్వాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించింది.. క్రిస్మస్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని కేసీఆర్ తెలిపారు.



## కేసీఆర్, హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

- మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగుబాటు కేసులో విచారణ కోసం కేసీఆర్, హరీశ్‌రావుకు భూపాలపల్లి జిల్లా కోర్టు ఆదేశాలు
- జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆ ఆదేశాలను సస్పెండ్ చేసిన హైకోర్టు

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు విషయంలో విచారణకు హాజరు కావాలంటూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సస్పెండ్ చేసింది. జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలు సరిగా లేవని న్యాయమూర్తి పేర్కొన్నారు. బ్యారేజీ కుంగుబాటుకు కేసీఆర్, హరీశ్‌రావు కారణమంటూ జిల్లా కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ అంశంలో జిల్లా కోర్టుకు విచారణ పరిధి లేదని కేసీఆర్, హరీశ్‌రావు తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా ఇంతకుముందు హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను న్యాయవాది గుర్తు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణను జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది.

## ఒకట్రెండు రోజుల్లో సీఎంను కలుస్తాం

- తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ప్రభుత్వం చిత్ర పరిశ్రమను దూరం పెడుతుందనేది దుష్ప్రచారాన్ని తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, ప్రొడ్యూసర్ దిల్ రాజు ఖండించారు. పరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తు చేశారు. ఒకట్రెండు రోజుల్లో సినీ ప్రముఖులతో సీఎంను కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇచ్చారని తెలిపారు. మంగళవారం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన బాధితుడు శ్రీతేజ్‌ను ఆయన పరామర్శించారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని దిల్‌రాజు ప్రకటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

ఇన్ని రోజులు అమెరికాలో ఉన్నందున రాలేకపోయానని తెలిపారు. అమెరికా నుంచి రాగానే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. అల్లు అర్జున్‌ను కూడా త్వరలో కలుస్తానని చెప్పారు. సంధ్య థియేటర్ ఘటన ఎవరూ కావాలని చేసింది కాదని దిల్ రాజు అభిప్రాయపడ్డారు. అది దురదృష్టకర ఘటనగా అభివర్ణించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండే బాధ్యత తనదే అని తెలిపారు. రేవతి భర్త భాస్కర్‌కు ఉపాధి కల్పించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు.

ప్రభుత్వం చిత్ర పరిశ్రమను దూరం పెడుతుందనేది దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. పరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తు చేశారు. ఒకట్రెండు రోజుల్లో సినీ ప్రముఖులతో సీఎంను కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇచ్చారని తెలిపారు. తాను ప్రభుత్వానికి, చిత్రపరిశ్రమకు మధ్య వారధిగా ఉంటానని దిల్ రాజు చెప్పారు. ఎలాంటి సమస్యలు రాకుండా చూసే బాధ్యత తనపై ఉందన్నారు. సీఎంతో మాట్లాడారని, తర్వాత అల్లు అర్జున్‌ని కలిసి మాట్లాడుతానని తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు.

తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి భర్తకు ఓకే అంటే సినిమా ఇండస్ట్రీలోనే ఉద్యోగం ఇస్తామన్నారు. ఇప్పటికే ఆయన ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారని చెప్పారు. ఆయన ఓకే అంటే ఉద్యోగంపై అటు సీఎంతో, మాట్లాడతాను అన్నారు. దీని కంటే బెటర్‌గా ఏం చేయాలో అన్నది కూడా సీఎంతో చర్చిస్తానన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు ఇంకా కోలుకుంటున్నాడని తెలిపారు. వెంటిలేటర్ సహాయం లేకుండానే ఐసీయూలో ఉన్నాడని వివరించారు. త్వరగా ఆ బాలుడు కోలుకుంటే అన్నీ సర్దుకుంటాయని పేర్కొన్నారు. థియేటర్‌లో జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు

మిగితా 2వ పేజీలో



# 3 గంటలకుపైగా విచారణ

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై అల్లుఅర్జున్‌ను విచారించిన చిక్కడపల్లి పోలీసులు
- అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డ్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి సినీనటుడు అల్లుఅర్జున్‌ను హైదరాబాద్ చిక్కడపల్లి పోలీసులు విచారించారు. మంగళవారం ఉదయం 11.05 గంటలకు అల్లు అర్జున్ తన తండ్రి, నిర్మాత అల్లు అరవింద్‌తో కలిసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి, బన్నీ వాసు వీరితో ఉన్నారు. ఈ మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రాజునాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక గదిలో అల్లు అర్జున్‌ను విచారించారు. దాదాపు నాలుగు గంటల పాటు సాగిన విచారణలో పలు కీలక విషయాలను పోలీసులు రాబట్టినట్టు తెలుస్తోంది. 50కిపైగా ప్రశ్నలను అల్లు అర్జున్ ముందుంచి ఆయన స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డు చేసినట్టు తెలిసింది. మొదటగా అల్లు అర్జున్ ఆ రోజు సంధ్య థియేటర్‌కు

మిగితా 2వ పేజీలో

# పేదలను ఇబ్బంది పెడితే..సహించేది లేదు.



- ప్రజలను ఏళ్ల తరబడి ఇబ్బందికి గురి చేస్తుంటే ఏం చేస్తున్నారు..
- నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టండి
- స్మార్ట్ సిటీ పనులపై ప్రజలకు స్పష్టత ఇవ్వండి
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల్లో గడువు ముగిసినా పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో రాజన్న సిరిసిల్ల అండ్ కరీంనగర్ జిల్లాల దిశ సమావేశం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లంతా సిండికేట్ గా మారి ప్రజలకు ఏళ్ల తరబడి ఇబ్బంది కలిగిస్తున్నారని, ఇకపై చూస్తూ ఊరుకోబోమని సిండికేట్ గా మారి గడువులోగా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లకు 60 సీ కింద నోటీసులిచ్చి చర్యలు తీసుకోవాలని కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్య, వైద్య శాఖలకు నిధులిస్తున్నా, ప్రభుత్వ ఆసుపత్రులకు పైసలిస్తున్నా,వాటి పనితీరు మెరుగుపర్చుకోకపోవడంపైనా తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల, వేల కోట్ల నిధులిస్తున్నా ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాటన్ మందుల్లేవంటారని,ఎక్స్ రే మిషన్ కరాబైందంటారని,దశాబ్దాలు మారినా సర్కార్ ఆసుపత్రుల తీరు మారదా అని అధికారులను ప్రశ్నించారు.ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారాల్సిందేనని, లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవనిఅన్నారు . నేషనల్ హెల్త్ మిషన్ నియామకాల్లోనూ భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయని వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో ఎంక్వైరీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. మోదీ ప్రభుత్వం అర్హులందరికీ ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తూ, కట్టెల పొయ్యి బాధ లేకుండా చేస్తుంటే... వందలాది మంది పిల్లలు చదువుకునే పాఠశాలల్లో కట్టెల పొయ్యిపై వంట చేస్తూ వారి ఆనారోగ్యాలను దెబ్బతీయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇకపై కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో ప్రయోగాత్మకంగా గ్యాస్ స్టవ్ పై మధ్యాహ్న భోజనం వండిపెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విభాగాలకు సంబంధించి ఏ శాఖలో చూసినా కేంద్ర నిధుల సపోర్ట్ చాలా ఎక్కువగా ఉందిఅని అన్నారు.గ్రామీణ వ్యవస్థకు మూలాధారమైన ఎన్నో కార్యక్రమాలకు సెంట్రల్ ఫండ్ ప్రాణం పోస్తుందని,పట్టణ ప్రాంతాల్లోని ప్రగతి పనులకు కూడా కేంద్రం ఇచ్చే పైసలే అండగా నిలుస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రెండు కళ్లుగా భావించాలని,కానీ కొందరు అధికారులు ఒంటి కన్నుతో చూస్తూ కేంద్ర పథకాల అమలుపై నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఏ అధికారికైనా అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు సమానమనే భావన ఉండాలని,అంతిమంగా ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ కలెక్టర్ పమేల సత్పతిసిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,కేంద్ర హెూంశాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అంద్ర వంశీ , కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ వాజ్ పేయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్దపీట..

- అభివృద్ధి,సంక్షేమానికి సమ ప్రాధాన్యత..
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**బలగం టీవీ , వేములవాడ**

అభివృద్ధి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో సమ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి అండ్ షాది ముబారాక్ చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామన్నారు. ఇప్పటికే మహిళా తల్లులకు ఉచితా బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని,వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు రైతులకు ఉచిత కరెంటు ప్రారంభించారని,మహిళలను లక్షాధికారులు చేయడానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతీ పెద వారికి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందనీ అన్నారు . వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు సుమారు 10 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ వో సి లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 800 కోట్ల పైచీలకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందనీఅన్నారు.మెరుగైన వైద్యం అందించడనికి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల సంఖ్యను పెంచడం జరుగుతుందన్నారు.రైతులను రాజుగా చేసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అందులో భాగంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట పావలా పావల చేసారే తప్ప పూర్తిగా చేయలేదన్నారు.. ప్రజా ప్రభుత్వం లో సంవత్సరం పూర్తి కాకుండానే ఇంచుమించు 21 వేల కోట్లు మేర రైతు రుణమాఫీ చేసామన్నారు.. సాంకేతికత కారణాలవలన ఆగిపోయిన వారికి కూడ తప్పకుండా రుణమాఫీ చేస్తాం అని అన్నారు .నియోజకవర్గంలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్నామని,ఇప్పటికే మల్రిపల్లి రిజర్వాయర్, కళికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.2009 కంటే ముందే మన ప్రాంతంలో చందుర్తి,రుద్రంగి,ఫాజుల్ నగర్ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నట్లు అన్నారు .. గత పాలకులు మన ప్రాంతంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పట్టించుకోలేదన్నారు. రాజన్న ఆలయం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని,కొన్ని అంశాలపై కొందరు ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. జనవరి నుండీ రేషన్ దుకాణల ద్వారా సన్నపు బియ్యం పంపిణీ చేస్తామనిఅన్నారు .త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,తహశీల్దార్ డి.సుజాత,ఎంపీడీవోలు రాజు మల్హోత్రా, శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలకుర్తి పరశురాములు, చెరుకు శంకరయ్య, మానుకోట పర్శరములు, డిసిసి ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్,రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, సోయినేని కర్ణాకర్, సయ్యద్ ఆదిల్ పాషా, నీరటీ మల్లేశం, చిలక ప్రభాకర్, రోమాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు..

# ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 19న తొలి మ్యాచ్.. మార్చి 9న ఫైనల్
- ఫిబ్రవరి 23న భారత్-పాక్ మ్యాచ్

**బలగం టీవీ , హైదరాబాద్**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది పాక్ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్న విషయం తెలిసిందే. ట్రోఫీ షెడ్యూల్‌ను మంగళవారం ఐసీసీ విడుదల చేసింది. ఈ ఐసీసీ ఈవెంట్ ఫిబ్రవరి 19న మొదలవనున్నది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్థాన్ కరాచీలో న్యూజిలాండ్‌తో తలపడనున్నది. పాకిస్థాన్ చివరి లీగ్ మ్యాచ్ ఫిబ్రవరి 27న బంగ్లాదేశ్‌తో రావల్పిండిలో ఆడుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్-పాకిస్థాన్ మధ్య లీగ్ మ్యాచ్ ఫిబ్రవరి 23 (ఆదివారం) జరుగనున్నది. టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొననున్నాయి. ఇందులో గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఉన్నాయి. గ్రూప్-బీలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ జట్లు ఉన్నాయి.

భారత్‌లో తొలి మ్యాచ్‌ని ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనున్నది. ఆ తర్వాత 23న పాక్‌తో.. మార్చి 2న న్యూజిలాండ్‌తో ఆడుతుంది. భారత్ మ్యాచులన్నీ దుబాయి వేదికగా జరుగనున్నాయి. భారత్ మ్యాచులు మినహా మిగతా మ్యాచులన్నీ పాక్ వేదికగా జరుగుతున్నాయి. మార్చి 4, మార్చి 5 తేదీల్లో రెండు సెమీఫైనల్స్ జరుగుతున్నాయి. రెండు సెమీ ఫైనల్స్‌కు రిజర్వ్ డే ఉంటుంది. మార్చి 9న ఫైనల్‌కు సైతం రిజర్వ్ డే ఉంటుంది. భారత్ సెమీస్‌కు అర్హత సాధిస్తే.. ఆ మ్యాచులన్నీ దుబాయిలోనే జరుగుతాయి.

టీమిండియా క్వాలిఫై కాకపోతే పాక్‌లోనే జరుగుతాయి. టీమిండియా ఫైనల్‌కు చేరుకోకపోతే ఫైనల్ లాహెూర్ స్టేడియంలో జరుగుతుంది. భారత్ టైటిల్ రేసులో నిలిస్తే యూఏఈలో జరగనుంది. భారత జట్టును పాక్‌కు పంపేందుకు కేంద్రం నిరాకరించడంతో బీసీసీఐ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలని పట్టుబట్టింది. ఈ క్రమంలో ఐసీసీ పాక్‌ను ఒప్పించింది. అయితే, పాక్ సైతం షరతులు విధించింది. 2024-27 వరకు భారత్‌లో జరిగే ఐసీసీ ఈవెంట్స్‌ని సైతం హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాల్సిందేనని పట్టుబట్టగా.. అందుకు ఐసీసీ, బీసీసీఐ అంగీకారం తెలిపాయి. దాంతో ఐసీసీ ఈవెంట్లలో ఈ రెండు జట్లు తటస్థ వేదికల్లో తలపడనున్నాయి.

# మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్

**బలగం టీవీ , హైదరాబాద్**

ఖమ్మం పట్టణానికి ప్రమాదకరంగా మారిన మున్నేరు నదికి ఇరువైపుల యుద్ధప్రాతిపదికన రి-టైనింగ్ వాల్ పనులు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మున్నేరు ఉగ్రరూపం దాల్చినా ఖమ్మానికి ఎలాంటి నష్టం లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించారు. మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ పనుల పురోగతిపై అధికారులతో చర్చించేందుకు మంత్రి రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ అధికారుల నుంచి వివరాలు తెప్పించుకుని తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ చరిత్ర పుస్తకంగా రావాలి

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాక భారత భూభాగాన్ని కోల్పోయామని అన్నారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని.. రెండు దళిత జాతులు ఉచకోతలు కోసుకుంటున్నాయని తెలిపారు. ఈ అంశంపై భారత బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవట్లేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో రెండు జాతుల మధ్య విబేధాలు అంతర్గత యుద్ధంగా మారణాయుధాలు ప్రయోగించడం, కేంద్ర సైనిక బలగాలు నివారించలేకపోవడం చూస్తుంటే అక్కడ ఖనిజ సంపదపై కార్పొరేట్ సంస్థల కన్ను పడిందని తెలుస్తోందన్నారు. ఈ రెండు అంశాలపై పార్లమెంటులో లోతైన చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. సోషలిస్టు విధానంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని యాదవరెడ్డి నమ్మారని అన్నారు. పదవులకు అనుగుణంగా వారు ఎప్పుడూ నిర్ణయం తీసుకోలేదని.. తెలంగాణ ఏర్పాటుపై యాదవరెడ్డితో సోనియా చర్చించారని అన్నారు. అంతేకాదు.. మోడీ ప్రధాని అయ్యాక ప్రైవేటు వ్యక్తుల పెట్టుబడులు పెరిగాయని ఆరోపించారు. ప్రైవేటు సంస్థల పెట్టుబడులపై విస్తృతంగా చర్చ జరగాలని పిలుపునిచ్చారు. అదానీ సంస్థ హైదరాబాద్‌లో డ్రోన్‌లు తయారు చేసి ఇజ్రాయిల్‌కు సరఫరా చేస్తున్న విషయం పై స్పందిస్తూ రక్షణ ఆయుధ పరికరాలు తయారీ కేంద్ర ప్రభుత్వం ఒప్పందంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇచ్చిందని ఏక పక్షంగా రద్దు కుదరదని చెప్పారు.

# 3 గంటలకు పైగా విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చేటప్పుడు ఎవరి అనుమతి తీసుకున్నారని ప్రశ్నించినట్టు తెలిసింది. అలాగే పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారని, పోలీసులు అనుమతి నిరాకరించినట్టు మీకు సమాచారం ఇచ్చారా? లేదా?.. తొక్కసలాటలో రేవతి చనిపోయినట్టు థియేటర్లో ఉన్నప్పుడు తెలిసిందా లేదా అని అడిగినట్లు తెలుస్తోంది. అనుమతి లేకుండా రోడ్డు షో ఎందుకు నిర్వహించారని ప్రశ్నించగా అల్లు అర్జున్ సమాధానం దాటవేశారని తెలిసింది.

అలాగే ఆయనతో వచ్చిన బౌన్సర్ల గురించి పలుమార్లు ప్రశ్నించినట్టు సమాచారం. సుదీర్ఘంగా విచారించిన అనంతరం దాదాపు 3 గంటల ప్రాంతంలో అల్లు అర్జున్‌ను పోలీసులు పంపించారు. అయితే విచారణ నిమిత్తం అందుబాటులో ఉండాలని ఎపుడు పిలిచినా విచారణకు హాజరు కావాలని పోలీసులు అల్లు అర్జున్‌కు తెలిపారు.

# ఒకట్రెండు రోజుల్లో సీఎంను కలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి భర్తకు ఒకే అంటే సినిమా ఇండస్ట్రీలోనే ఉద్యోగం ఇస్తామన్నారు. ఇప్పటికే ఆయన ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారని చెప్పారు. ఆయన ఒకే అంటే ఉద్యోగంపై అటు సీఎంతో, మాట్లాడతాను అన్నారు. దీని కంటే బెటర్‌గా ఏం చేయాలో అన్నది కూడా సీఎంతో చర్చిస్తానన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు ఇంకా కోలుకుంటున్నాడని తెలిపారు. వెంటిలేటర్ సహాయం లేకుండానే ఐసీయూలో ఉన్నాడని వివరించారు. త్వరగా ఆ బాలుడు కోలుకుంటే అన్నీ సర్దుకుంటాయని పేర్కొన్నారు. థియేటర్‌లో జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు దిల్ రాజు. గతంలో చాలా సినిమాలు రిలీజ్ అయ్యాయని కానీ ఎప్పుడు ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు జరిగిన దానిపై అందరూ బాధతో ఉన్నామని అయితే ఇందులో తప్పు ఒప్పులు పక్కన పెడితే ఆ కుటుంబాన్ని ఎలా ఆదుకుంటామనే విషయంపై చర్చిస్తున్నామని అన్నారు. అటు ప్రభుత్వం, ఇటు సినిమా పరిశ్రమ కూడా అదే పనిలో ఉన్నట్టు పేర్కొన్నారు.

సినిమా పరిశ్ర, ప్రభుత్వానికి మధ్య దూరం పెరిగిందనే కథనాలు సరికాదని దిల్ రాజు సూచించారు. రెండూ కూడా ఒకే ఆలోచనతో ఉన్నాయని రేపో ఎల్లుండో సీఎంతో కలుస్తానని పేర్కొన్నారు. ఇప్పటికే ఒకసారి రేవంత్ రెడ్డితో మాట్లాడినట్టు వివరించారు. సినిమా ఇండస్ట్రీకి ఏం కావాలో చెప్పామని అన్నారు. సినిమా ఇండస్ట్రీ సమస్యలు తీర్చేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారని అన్నారు. సీఎంతో త్వరోలనే మీటింగ్ ఉంటుందని చెప్పారు.

# అమిత్ షాను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలి

- రాబోవు రోజుల్లో బీజేపీని గద్దె దించాలి..
- పేదల సంపదను అదానీకి, అంబానీకి దోచిపెడుతుండ్రు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల**

పార్లమెంట్ సమావేశాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షాను చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుండి వెంటనే భర్త రఫ్ చేయాలని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అమిత్ షాను మంత్రి వర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్‌లో భాగంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ నాయ కులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శ్రీనివాస మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో రెండవ స్థానంలో,దేశానికి హోం మంత్రిగా ఉన్న అమిత్ షాఅంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అమిత్ షా అంబేద్కర్ పై మాట్లాడిన మాటలకు దేశం యావత్తున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారని,అమిత్ షాను వెంటనే మంత్రివర్గంలో నుండీ వెంటనే భర్తరఫ్ చేయాలని కొరుతున్నప్పటికీ కనీస స్పందన కూడా లేదని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనర్టీ వర్గాలు ఏకదాటిపైకి వచ్చి అహంకారంతో మాట్లాడిన అమిత్ షా మాటలు ఖండిస్తున్నామని అన్నారు.దేశవ్యాప్తంగా అనేక ఆందోళన జరుగుతున్న మోడీ అమిత్ షాను వెనకేసుకొరావడం విడ్డూరంగా ఉన్నదని,అమిత్ షా పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దేవుడి తర్వాత దేవుడిగా పేదవారు అంబేద్కర్ను కొలుస్తారని,డా బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అవపోషణ చేసుకొని భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించారని,అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి భారతదేశంలోని ప్రజలకు అనేక హక్కులు కల్పించబడ్డాయని, అట్లాంటి మహనీయుడి పై అమిత్ షా అహంకార పూరితమైన మాటలు మాట్లాడడం దారుణమని అన్నారు.ఇప్పటికే అసెంబ్లీ ఆవరణలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టాం.బిజెపి ప్రభుత్వం దేశంలోని పేదల సంపదను ఆదాని, అంబానీల దోచుపెడుతుందని, ఆదానీ 2014 సంవత్సరం లో సంపన్నుల జాబితాలో 600 పై గా ఉండగా, నేడు రెండవ స్థానానికి ఏ విధంగా వచ్చారో సమాధానం లేదుఅని అన్నారు.పార్లమెంట్లో ప్రశ్నించిన 150 మంది ఎంపీలను బహిష్కరించారని,దేశంలో నియంతృత్వ పరిపాలన చేస్తున్న బీజేపి ని రాబోవు రోజుల్లో గద్దె దించాలని అన్నారు.

మణిపూర్లో ప్రజలు వారి హక్కులను కోల్పోతున్న ప్రధాని మోడీ, అమిత్ షా వారి గురించి పట్టించుకోవడం లేదు అని,మణిపూర్ లో జరుగుతున్న వాటిపై నోరు మెదపని భారతీయ జనతా పార్టీ వైఖరిని కాంగ్రెస్ పార్టీ పక్షాన తప్పు పడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, నాయకులు సంగీతం శ్రీనివాస్ ,చక్రధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ వాహనాలు నడుపుతూ పట్టుపడితే చర్యలు తప్పవు

- మైనర్ తల్లిపై కేసు నమోదు రిమాండ్ కి తరలింపు..
- డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి.

**బలగం టీవీ , సిరిసిల్ల**

మైనర్ బైకు నడవడం వల్ల ఒకరి మృతికి కారణమైన మైనర్ తల్లి పై, కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం రెండు బైకులు ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందినాడుఅని అన్నారు.రుద్రంగి మండలానికి చెందిన గడ్డం లక్ష్మి కొడుకు మైనర్ అయినప్పటికీ, బైక్ ఇవ్వడం వలన తెలిసి తెలియని డ్రైవింగ్ తన బైకుతో కంటే రాములు (72) బైక్ ను ఢీకొనడంతో కంటే రాములు కి తీవ్రగాయాలు కావడంతో, ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యంలో మృతి చెందాడు అని అన్నారు.కంటే నర్సయ్య ఏరెడ్డి ఫిర్యాదు మేరకు మైనర్ కు ద్విచక్ర వాహనం ఇచ్చిన మైనర్ తల్లి గడ్డం లక్ష్మి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులు, వాహన యజమానుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయబడుతాయని,వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు.జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పట్టుబడిన మైనర్లకు,వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందనితెలిపారు.



# ప్రభుత్వ విప్ ని కలిసిన ప్రెస్ క్లబ్ కార్యవర్గం

**బలగం టీవీ ,తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఇటీవల ఏకగ్రీవంగా నియామకం ఏర్పాటు జరిగినందున వారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మొర శ్రీకాంత్, ఉపాధ్యాక్షులు దుబ్బాక రాజు, ప్రధాన కార్యదర్శి రెడ్డి రాజశేఖర్, కోశాధికారి గాధగోని సాగర్,సహాయ కార్యదర్శి గ్యాదనవేణి మధు, సంస్కృతిక కార్యదర్శి రెడ్డిమల్ల దేవరాజు పాల్గొన్నారు.

# రైతుల సంఖ్యకు అనుగుణంగా పీఏసీఎస్‌లు ఏర్పాటు చేయాలి..

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**బలగం టీవీ ,రాజన్న సిరిసిల్ల :**



జిల్లాలోని రైతుల సంఖ్యకు అనుగుణంగా నూతన పీఏసీఎస్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు.మంగళవారం కేంద్ర ప్రభుత్వ పథకం సహకార్ సే సమృద్ధి పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కమిటీ సభ్యులతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ డీడీఎం దిలీప్ పథకం పై వివరించారు. జిల్లాలో మొత్తం 24 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ నూతన పీఏసీఎస్ లు రైతుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి అన్ని సేవలు పీఏసీఎస్ లలో రైతులకు మరింత మెరుగ్గా అందాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి రామకృష్ణ,డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, కేడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ రావు, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వెట్టి చాకిరిని వ్యతిరేకిద్దాం....

- సమగ్ర శిక్ష ఉద్యోగుల, ఉపాధ్యాయునిల సమస్యలు పరిష్కరించాలి
- టీపీటీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి డిమాండ్

**బలగం టీవీ , సిరిసిల్ల**

సమగ్ర శిక్ష ఉద్యోగుల, ఉపాధ్యాయునిల సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 10 నుండి చేస్తున్న సమ్మె కు మద్దతు తెలియజేశారు. అనంతరం టీ పీ టీ ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పు వర్తింపజేయడం లేదు అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వ మొదటి పిఆర్సీ కమిషన్ ఇచ్చిన సిఫారసు మేరకు కనీస వేతనం చెల్లించడం లేదనీ,ఉద్యోగ భద్రత లేదు, వైద్య సదుపాయం లేదు అని అన్నారు.కనీసం ఉన్న సెలవులు వినియోగించుకోవాలన్నా ఎన్నో ఆంక్షలు,అన్నింటినీ తట్టుకొని పనిచేస్తున్నప్పటికీ ప్రోత్సాహం కరువైంది అని పంజాబ్, మణిపూర్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించారని అన్నారు.ఆంధ్రప్రదేశ్లో బేసిక్ పే చెల్లిస్తున్నారని,మన రాష్ట్రంలో కూడా కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఎన్ని ఉద్యమాలు చేసినప్పటికీ గత పాలకులు పట్టించుకోలేదు అని,వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు పర్వతి తిరుపతి, చకినాల రామచంద్రం,బండి ఉపేందర్, దూస సంతోష్, శ్రీరామోజు శ్రీనివాస్,సుల్తాన్ శ్రీనివాస్, ఎస్ ఎస్ ఏ,ఎస్ వో లు ఉద్యోగుల సంఘం నాయకులు దేవయ్య, వెంకటస్వామి, లు పాల్గొన్నారు.

# అత్యంత వైభవోపేతంగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

**బలగం టీవీ , తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా లక్ష్మి నరసింహ స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం,అన్నదానం, కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించి,కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్,కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు ,నాయకులు, భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## అండర్ 19 టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టు సిద్ధం

**బలగం టీవి, మెల్‌బోర్న్**

2025 మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్ టోర్నీకి భారత జట్టును ప్రకటించారు. 15 మందితో కూడిన జట్టును బీసీసీఐ మహిళల ఎంపిక కమిటీ వెల్లడించింది. ఈ జట్టుకు నిక్కీ ప్రసాద్ సారథ్యం వహించనుండగా.. సానికా చల్కే డిప్యూటీగా వ్యవహరించనుంది.

తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు అమ్మాయిలకు ఈ జట్టులో చోటు దక్కింది. హైదరాబాద్‌కు చెందిన గొంగడి త్రిష, కేసరి ధృతితో పాటు విశాఖపట్టణానికి చెందిన షబ్నమ్ అండర్ 19 ప్రపంచకప్‌కు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన మహిళల అండర్ 19 ఆసియా కప్ టోర్నీలో ఈ ముగ్గురు మెరుగైన ప్రదర్శన చేశారు.గొంగడి త్రిష హాఫ్ సెంచరీతో చెలరేగి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకుంది. అండర్ 19 ప్రపంచకప్ జట్టులోకి ఇద్దరు వికెట్ కీపర్లను తీసుకున్నారు. మరో ముగ్గురు ప్లేయర్లను స్టాండ్ బైగా ఎంపిక చేశారు.

మలేసియాలోని కౌలాలంపూర్ వేదికగా జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఈ టోర్నీ జరగనుంది. మొత్తం 16 జట్లు బరిలోకి దిగగా.. నాలుగు గ్రూప్‌లు విభజించారు. ప్రతీ గ్రూప్‌లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-6కు క్వాలిఫై అవుతాయి. సూపర్ సిక్స్‌లో రెండు గ్రూప్‌ల్లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్ చేరుతాయి.

గ్రూప్-ఏలో మలేసియా, శ్రీలంక, వెస్టిండీస్‌తో ఉన్న భారత్ ఉంది. జనవరి 19న వెస్టిండీస్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. 21న మలేసియా రెండో మ్యాచ్, జనవరి 23 శ్రీలంకతో మూడో మ్యాచ్‌లో తలపడనుంది. అండర్ 19 స్థాయిలో ఇది రెండో మహిళా టీ20 ప్రపంచకప్ కాగా.. 2023లో జరిగిన అరంగేట్ర అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలిచింది.

**భారత జట్టు ఇదే..**

నిక్కీ ప్రసాద్ (కెప్టెన్), సానికా చల్కే (వైస్ కెప్టెన్), గొంగడి త్రిష, కమిలిని జి(వికెట్ కీపర్), భవికా అహిరె (వికెట్ కీపర్), ఈశ్వరి అవసరె, మిథిలా వినోద్, జోషితా వీజే, సోనమ్ యాదవ్, పర్ణికా సిసోదియా, కేసరి ధృతి, ఆయుషి శుక్లా, ఆనందితా కిశోర్, షబ్నమ్, వైష్ణవి ఎస్.

**స్టాండ్‌బై ప్లేయర్లు..**

నందన ఎస్, ఐరా జే, అనధి టి

# జట్టుకు ఏది మంచిదో అదే చేస్తాం

**- నా గాయం చిన్నదే. నేను ఫిట్‌గానే ఉన్నాను**

**- కోహ్లీ తన బలహీనతను అధిగమించే ప్రయత్నం చేస్తున్నాడు.**

**- రోహిత్ శర్మ**



**బలగం టీవి, మెల్‌బోర్న్**

ఈ నెల 26 నుంచి భారత్-ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ వేదికగా బాక్సింగ్ డే టెస్ట్ మొదలవనున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం రెండు జట్లు చెరో మ్యాచ్‌ను నెగ్గగా.. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే టెస్ట్‌కు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు విషయాలు చెప్పాడు. జట్టుకు మేలు చేసే నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. తన గాయం చిన్నదని, ఫిట్‌గా ఉన్నానని స్పష్టం చేశాడు. నాలుగో టెస్ట్‌లో టీమిండియా ఓపెనర్ అనేది సీక్రెట్ అని కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు.


'నా గాయం చిన్నదే. నేను ఫిట్‌గానే ఉన్నాను. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ గురించి ఆలోచించకండి. కొన్ని విషయాలు బయట పెట్టాలి. మరికొన్ని దాచిపెట్టాలి. జట్టుకు ఏది మంచిదో అదే చేస్తాం. టీమిండియా ఓపెనర్ ఎవరా? అనేది సీక్రెట్. విరాట్ కోహ్లీ తన ఆఫ్ స్టంప్ బలహీనతను అధిగమించే ప్రయత్నం చేస్తున్నాడు. యశస్వి జైస్వాల్ సహజ శైలిలో ఆడుతాడు. అతనికి స్వేచ్ఛగా ఆడే అవకాశం ఇవ్వాలి. అతను మా అందరి కంటే తన బ్యాటింగ్‌ను బాగా అర్థం చేసుకుంటాడు. అడిలైడ్ వేదికగా జరిగిన టెస్ట్‌లో శుభ్‌మన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ భారీ స్కోర్లుగా మల్చలేకపోయాడు. మా కుర్రాళ్ల ఆశావహుల్లో గిల్ ఒకడు. ప్రతీసారి భారీ స్కోర్లు చేయడం అంత సులువైన పనికాదు. గిల్ నాణ్యమైన ఆటగాడు. అతను బ్యాటింగ్‌ను అర్థం చేసుకుంటాడు. భారత జట్టులోకి రాకముందు అతను చాలా పరుగులు చేశాడు.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

రిషభ్ పంత్ ఫామ్‌పై కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రోహిత్ శర్మ తెలిపాడు. 'ఇటీవల రిషభ్ పంత్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. రెండు మ్యాచ్‌ల్లో విఫల మైనంత మాత్రానా అతనిపై ఓ నిర్ణయానికి రావడం సరికాదు. ఏం చేయాలో అతనికి బాగా తెలుసు. భారత ఆటగాళ్లంతా ఒకే పడవలో ఉన్నాడు. వారు చేసే పనిని క్లిష్టతరం చేయాల్సిన అవసరం లేదు. జట్టు కోసం ఏం చేయాలో వారికి బాగా తెలుసు.'అని రోహిత్ బదులిచ్చాడు.

## నిలకడగా వినోద్ కాంబ్లి ఆరోగ్యం

**బలగం టీవి, న్యూఢిల్లీ**

భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిసింది. ఆయన గతకొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో థానే జిల్లాలోని కల్వార్‌లో ఉన్న ఓ దవాఖానలో చేరారు. ప్రస్తుతం ఐసీయూలో ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.మూత్రనాళాల ఇన్‌ఫెక్షన్‌తో అతడు దవాఖానలో చేరగా వైద్య పరీక్షల్లో అతడి మెదడులో రక్తం గడ్డకట్టినట్టు తేలింది. ఈ క్రమంలో తన ఆరోగ్య పరిస్థితిపై కాంబ్లి తాజాగా స్పందించారు. వైద్యుల వల్ల తాను బతికే ఉన్నానని తెలిపారు. 'ఇక్కడి డాక్టర్ల వల్ల నేను బతికి ఉన్నాను' అంటూ హాస్పిటల్ బెడ్‌పై నుంచి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం కాంబ్లి స్టేట్‌మెంట్ వీడియో వైరల్ అవుతోంది.





## 'అన్‌స్టాపబుల్'లో సందడి చేయనున్న బాలయ్య, వెంకటేశ్..

**బలగం టీవి, హైదరాబాద్**

నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'.నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి తదితరులు వచ్చి సందడి చేశారు. ఇప్పుడు తాజాగా ఈ షోకి విక్టరీ వెంకటేష్ రాబోతున్నాడు.ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా.. వెంకటేశ్ 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'షోకి వచ్చి సందడి చేశాడు. వెంకటేశ్‌తో పాటు అన్న సురేష్ బాబు, దర్శకుడు అనిల్ రావిపూడి కూడా వచ్చి అల్లరి చేశారు. అందుకు సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది.

## 27న ఓటీటీలోకి ఆర్‌ఆర్‌ఆర్ డాక్యుమెంటరీ

**బలగం టీవి, హైదరాబాద్**

కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలుగా దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. 'ఆర్‌ఆర్‌ఆర్- బిహైండ్ అండ్ బియాండ్' అంటూ వచ్చిన ఈ డాక్యు ఇటీవలే ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదలైంది. తాజాగా ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 27 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్ విడుదల చేసింది.




## కిచ్చా సుదీప్ మాక్స్ ట్రైలర్ విడుదల

**బలగం టీవి, హైదరాబాద్**

కిచ్చా సుదీప్ తాజా చిత్రం మాక్స్. విజయ్ కార్తికేయన్ డైరెక్ట్ (డెబ్యూ) చేస్తున్న మాక్స్ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. టాలీవుడ్ నటుడు సునీల్, 'అఖండ' ఫేమ్ శరత్ లోహితస్య కీలక పాత్రల్లో నటించారు. వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ సంస్థలపై కోలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ కలైపులి ఎస్ థాను ఈ చిత్రాన్ని నిర్మించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించారు.

'మా పొలిటికల్ కెరీర్ కి ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్' అని వాయిస్ ఓవర్‌లో డైలాగ్ వస్తుండగా ట్రైలర్ మొదలైంది. ఆ తర్వాత సునీల్ క్యారెక్టర్ పరిచయం చేశారు. 'చావు ఎదురొచ్చినా సరే మా అబ్బాయి ఒంటరిగా నిలబడి పోరాడతాడు' అని హీరో మదర్ డైలాగ్ చెప్పిన తర్వాత కిచ్చా సుదీప్ ఎంట్రీ అదిరింది. 'ఈ ఒక్క రోజు రాత్రి స్వచ్ఛ భారత్' కార్యక్రమం చేపడదాం', 'సేవ పేరుతో రాజకీయాల్లోకి వచ్చే ప్రతి పకోడీ గాడు సమాజ సేవకుడే. మొత్తం క్లీన్ చేసి పారేద్దాం' డైలాగులు ట్రైలర్ స్టార్టింగులో కనిపించిన పొలిటికల్ లీడర్లను టార్గెట్ చేశాయని అర్థం అవుతుంది. 'మ్యాక్స్‌తో మాట్లాడేటప్పుడు మ్యాగ్జిమమ్ సైలెన్స్ ఉండాలి' అని ట్రైలర్ చివర్లో సుదీప్ చెప్పే డైలాగ్ అందరినీ ఆకట్టుకుంటుంది.



## బెన్ స్టోక్స్‌కు గాయం

**బలగం టీవి, న్యూఢిల్లీ**

ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయపడ్డాడు. అతని తొడ కండరాల్లో చీలిక వచ్చింది. దీంతో అతను మూడు నెలల పాటు క్రికెట్‌కు దూరంగా ఉండనున్నాడు. తొడకండరాలకు వచ్చే నెలలో స్టోక్స్‌కు సర్జరీ చేయనున్నారు. దీనిపై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. హామిల్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మూడవ టెస్టు సమయంలో స్టోక్స్ గాయపడ్డాడు. ఫిబ్రవరిలో పాకిస్థాన్‌లో ప్రారంభంకానున్న చాంపియన్స్ ట్రోఫీకి ప్రకటించిన జట్టులో స్టోక్స్ కు చోటు దక్కలేదు. గతంలో కూడా కండరాల సమస్యతో స్టోక్స్ బాధపడ్డాడు. శ్రీలంకతో జరిగిన హోం సిరీస్, పాకిస్తాన్‌తో జరిగిన ఫస్ట్ టెస్టుకు అతను మిస్సయ్యాడు.